విశాలాంధ్ర విశాఖపట్నం

గురువారం 26, డిసెంబర్ 2024

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ ఆర్.కె. బీచ్ వేదికగా జనవరి 04వ తేదీన జరిగే నావికాదళ విన్యా సాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్ర మాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయన విశ్వప్రియ ఫంక్షన్ హాలు, ఆర్కే బీచ్‌కు అభిముఖంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన వేదికను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, నేవీ కమాండర్ హ్యాపీ మోహన్ ఇతర అధి

కారులతో కలిసి పరిశీలిం చారు. నాలుగో తేదీ సాయంత్రం కార్యక్రమం జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభాస్థలికి చేరుకునే దగ్గర నుంచి తిరుగు పయన మయ్యే వరకు సంబంధిత షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ ఆ మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు.

29 నుంచి దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వార్షికో త్సవం ఈ నెల 29, 30, 31 తేదిలలో ఘనంగా జరుపబడునని ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, అన్నసంతర్పణ దాతలు జగుపిల్లి వారి కుటుంబ సభ్యులు జగుపిల్లి నాని, జగుపిల్లి అప్పారావు మరియు పిళ్లా వెంకటరమణ తదితరులు సంయుక్తంగా తెలిపారు. 29వ తేదీ ఆదివారం ఉదయం 7:30 గంటలకు పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత సుగంధ జాలాభిషేకం, అనంతరం నాగవల్లి దళార్చన, సిందూరార్చన, పుష్ప అర్చన మొదలగు పూజ కార్యక్రమాలు జరపనున్నట్లు తెలిపారు. 30వ తేదీన శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి ఉదయం 7:30 గంటలకు పంచామృత సుగంధ జలాభిషేకం, అనంతరం అలంకరణ, కుంకుమార్చన, పుష్ప అర్చన, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో చంద్రంపాలెం జగుపిల్లి వారి కుటుంబ సభ్యులు సహకారాలతో అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 31వ తేదీన శ్రీ షిర్డీ సాయినాధునికి పంచామృత సుగంధ జాలాభిషేకం, అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అప్పన్న దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో నిరంతరం స్వామి, అమ్మవార్లకు జరిగే అలంకరణలు అత్యంత మహిమాన్వితమని ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు అన్నారు సింహాచలం దేవస్థానం ప్రతీ ఏటా మాదిరిగానే సింహాద్రి నాథుడు అలంకరణలతో ప్రత్యే కంగా రూపొందించిన 2025 క్యాలెం డర్‌ను బుధవారం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ఈవో త్రినాధరావు, ఆలయ ప్రధానాచార్యులు శ్రీనివాసాచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు చేతుల మీదుగా స్వామివారి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఈవో త్రినాధరావు మాట్లాడుతూ

నిత్యం దైవారాధనలో ఉంటూ స్వామి వారిని సేవించుకోవడం, ప్రతి ఏటా స్వామి అలంకరణలతో క్యాలెండర్ రూప కల్పన చేసి భక్తులకు అందజేయడం, ఈ విధంగా స్వామి అలంకరణలను చేరువ చేయడం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెరుగుతుందన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, అశోక్ గజపతిరాజు స్వామి అలంకరణలతో కూడిన క్యాలెండర్ బాగుందని కొనియాడారు.

ఏకేసీ కాలనీలో కమ్యూనిటీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రా మిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఏకేసీ కాలనీలో సుమారు 18 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ భవనాన్ని, 5 లక్షలతో జిమ్ పరికరాలను బుధవారం వార్డు కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన హయా ంలో చాలా అభివృద్ధి కార్య క్రమాలను చేయడం జరిగిందని, యువత కోసం ఈ జిమ్‌ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పెద్దల సహకారాలతో ఇంకా వార్డు అభివృద్ధి చేయడం

జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట వర్మ, వరపల మహేష్, గణేష్ మిశ్రా, గుండపు ఆశోక్, దేబర్కి కృష్ణ, జెర్రిపోతుల శివ, పట్నాల వెంకటేష్, బంటు కోటేశ్వరరావు, అన్నం వాసు, గుండపు సందీప్, వప్పల శివ, శేఖర్, ప్రవీణ్, సాంబ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు మానవాళి మనుగడకు ఆచరణీయం

విశాలాంధ్ర - మధురవాడ: మధురవాడ ప్రాంత చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 5వ వార్డు పరిధి స్వయంకృషినగర్ పెంతకొస్తు ప్రార్థనా మందిరంలో పాస్టర్ విజయారాజు, బంక అప్పారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహి ంచారు. వేడుకలలో

క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తులు వెలిగించి ఆరాధించారు. ముఖ్యఅతిథిగా హాజరైన 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ శాంతికి, కరుణకు, సేవకు ప్రతీక క్రీస్తు అని, అందరూ సేవాభావం అలవరచుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు, రగ్గులు, చీరలను పంపిణీ చేశారు.

విద్యుత్ స్థంభాలు వేయించాలని గంటాకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి జోన్ 3వ డివిజన్లో

విద్యుత్ స్థంభాలు కొన్ని ప్రదేశాల్లో అవసరమని అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే వేయించే విధంగా చేయాలని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ 3వ డివిజన్లో నేరెళ్లవలస కోలనీ, బోయవీధి, గొల్లలపాలెం, కృష్ణాకోలనీ, ఎగువపేట, గొల్లవీధి, తోటవీధి తదితర ప్రాంతాల్లో నూతనంగా విద్యుత్ స్థంబాలు వేయాలని, కొన్ని ప్రాంతాల్లో పాత స్థానంలో కొత్తవి వేయవలసిందిగా గంటాకి విజ్ఞప్తి చేసామని అన్నారు. అదేవిదంగా కొన్ని విద్యుత్ వైర్లు ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్లపై ఉన్నాయని దీనివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీచేసి ఎక్కడ కొత్త స్థంబాలు అవసరమో, ఎక్కడ వైర్లు మార్చాలో ముందుగా గుర్తించి అమలు అయ్యేవిధంగా చేయాలని గంటా శ్రీనివాసరావుకి విజ్ఞప్తి చేసామని గంటా నూకరాజు తెలియజేసారు.

బాలల చిత్రకళ పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం: చిత్రకళ ప్రపంచ భాషని జీవీఎంసీ వైద్య అధికారిని పి హేమలత అన్నారు. బుధవారం బిఎన్ఆర్ ఫౌండేషన్ భవన్‌లో విశాఖ చిత్రకళ పరిషత్ ఆధ్వర్యంలో బాలల చిత్రకళ పోటీలు విశాఖ యువ కళాకారుల చిత్ర కళా ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను లలిత కలలపై మళ్లించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అంత్యకుల త్రినాధ్ మాట్లాడుతూ వడ్డాది పాపయ్య, అంట్యాకుల పైడిరాజు తెలుగు చిత్రాకళకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి బుజ్జి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో పరిషత్ కార్యదర్శి సుంకర చలపతిరావు, డిఎస్ మనోహర్, బి.త్యాగరాజు, పత్తి ప్రసాద్, ప్రసంగించారు ఈ సందర్భంగా నగరానికి చెందిన 25మంది చిత్రకారులు చిత్రించిన సుమారు 200 చిత్రాలు ఆహుతులను అలరించాయి.

ప్రగతి కోసం నిరంతరం తపించిన వ్యక్తి వాజ్‌పేయ్

విశాలాంధ్ర - మధురవాడ: దేశప్రగతి కోసం నిరంతరం తపించిన మహా నేత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ అని 5వ వార్డు

కార్పొరేటర్ మొల్లి హేమలత పేర్కొ న్నారు. భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె ఆ వార్డులోని టీడీపీ కార్యాలయం వద్ద ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆయన తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేశారని, ఐటీ, టెలికం కమ్యూనికేషన్ రంగాల్లో దేశం గొప్ప పురోగతి సాధించేందుకు విశేషంగా కృషి చేశారని, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశ రూపురేఖలు మార్చారని, దూరదృష్టితో దేశం వికసిత భారత్ దిశగా ముందడుగు వేసిందని, పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవి కుమార్, నాయుడు, రమణ పాల్గొన్నారు.

పెందుర్తి: భారతమాత ముద్దుబిడ్డ భారతదేశ ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి సందర్భంగా జీవీఎంసీ 95 వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడు ఘన నివాళులర్పించారు. సుజాతనగర్ కార్పొరేటర్ ఆఫీసులో అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. మహనీయునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయ్ అని, తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చిక్కాల సతీష్, యువ మోర్చా అధ్యక్షులు గురునాథం, పిడివి ప్రసాద్,లక్ష్మణ్ కుమార్, కె.వెంకటరమణ, కె.అప్పలరాజు, కృష్ణమూర్తి, గోవిందరావు, కె.మాధవి, కెవిఆర్ లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: బీజేపీ నాయకులు వెల్లంకి బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు వాజ్‌పేయి జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు

పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ భారతరత్న అటల్ బీహారీ వాజ్ పేయి రాజకీయవేత్త మాత్రమే కాదని, రాజనీతిజ్ఞుడు భారతదేశంలో గ్రామీణ సడక్, యోజన,సర్వ శిక్ష అభియాన్, ఫోఖ్రాన్ పరీక్షలతో భారత్‌ను ఒక శక్తిగా మార్చి, నిజమైన సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బిజెపి నాయకులు పోతిన జీవన్ సంతోష్, పిల్లా సూర్యనారాయణ గుడిలోవ నీటి సంఘం డైరెక్టర్ కొలుసు శ్రీను, కె.వి.వి.సూర్యనారాయణ, బోర శ్రీను, ఉప్పాడ శివ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూపోర్టు సీఐని కలిసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: న్యూపోర్టు సీఐగా బాధ్యతలు చేపట్టిన తోకడ కామేశ్వర రావును పెద

గంట్యాడ సీపీఐ నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, పి.దుర్గారావు, జి.ఆనంద్, పల్లెటి పోలయ్య, వై.దేముళ్ళు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద గంట్యాడ సీపీఐ కార్యదర్శి యేల్లెటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. న్యూ పోర్ట్ పోలీస్ సిబ్బందికి క్రిస్టమస్, 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీల్ హెచ్ఎంఎస్ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు పాల్గొన్నారు.

పల్లాను కలిసిన ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర - గాజువాక: గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమంది పైడిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐఆర్, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పెండింగ్ బకాయిలను త్వరగా క్లియర్ చేయాలని, పీఆర్సీ కమిషన్ త్వరగా ఏర్పాటు చేసి పీఆర్సీను 2025 నుండి అమలు చేయాలని, నాన్‌టీచింగ్ సిబ్బందితోపాటు స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలని, స్థానిక పరిస్థితులను బట్టి ఎండిఎంను ఇంప్లిమెంట్ చేయడం మంచి నిర్ణయమని, దానిని ఎస్టీయూ స్వాగతిస్తుందని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఎండీఎంను అమలు చేయాలని కోరారు.

అప్పన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా 10వ రోజు స్థానాచార్యులు రాజగోపాల్ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. గోదాదేవి ధను ర్మాసంలో రంగనాధుడిని భర్తగా పొందడానికి వ్రతమాచరిస్తూ.. పాడిన పాశురాలలో ఈ రోజు తిరుప్పావై పదవ పాశురం కాగా వైభవంగా నిర్వహించారు. ఈ ధనుర్మాసం నెల రోజులూ విష్ణువుని స్తుతిస్తూ గీతాలను ఆలపించారు.

కంభంపాటిని కలిసిన శాఖురి

విశాలాంధ్ర - సాగర్‌నగర్: భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలలో

భాగంగా ఒడిశా గవర్నర్‌గా నియమితులైన కంభంపాటి హరిబాబును నగరంలో ఒక ప్రైవేట్ హోటల్లో 8వ వార్డు జనసేన వార్డు అధ్యక్షుడు శాఖురి శ్రీనివాస్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

విష్ణు పురాణ కలశ యాత్ర ర్యాలీ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డు కొండ దేవత అమ్మ గుడి నార్త్ ఇండియన్స్ చతుర్వేది ఆధ్వర్యంలో శ్రీ విష్ణు పురాణ కలశ యాత్ర ర్యాలీలో బుధవారం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు తనయుడు మౌర్యసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న, గూడేలు కృష్ణ, ఏడువాళ్ల ఇన్చార్జి జోజ్ బాబు, నార్త్ ఇండియన్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి ఆడారి ఆనంద్

విశాలాంధ్ర - విశాఖపట్నం: విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు. ఆయనకు కండువా కప్పి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి సాదరంగా ఆహ్వానించారు. ఆడారితోపాటు విశాఖ డెయిరికి చెందిన తొమ్మిది మంది డైరెక్టర్లు, యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి బీజేపీలో చేరారు. ఆడారి ఆనంద్‌కు రమణి కుమారి స్వయానా సోదరి. ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరానని, దేశం, రాష్ట్రం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు మద్దతిచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, బీజేపీ విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - తగరపువలస: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తగరపువలసలో గల ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో జనసేన జీవీఎంసీ ఒకటవ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరిమి ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

TATA

టాటా కేపిటల్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400 013, ఇండియా, CIN No. U65990MH1991 PLC060670

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 ("నిబంధనలు") నిబంధన 3తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") సెక్షన్13(2) కింద

ఇందుమూలంగా చట్టం నిబంధనల్లోని నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి టాటా కేపిటల్ లిమిటెడ్. (టిసిఎల్) (ఎన్‌సిఎల్‌టి ద్వారా ఆమోదించిన స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు అనుగుణంగా టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క(ట్రాన్స్‌ఫరీ) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) (అందరినీ ఏకంగా లేదా కలిపి "బాండ్ రాసిచ్చినవారు" అని చదువుకొనవలెను) లకు సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాలను ఈ కింద ఇచ్చిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించాలని పిలుపునిస్తూ ఇప్పటికే ఈ కింద పేర్కొన్న తేదీన వివరణాత్మక డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రిజిస్టరు పోస్ట్ ఎ.డి ద్వారా పంపిన సదరు నోటీసు నకళ్లు దిగువ సంతకందారు వద్ద అందు బాటులో ఉన్నాయి. వీటిని సదరు బాండ్ రాసిచిన్నవారు(లు) కావాలని కోరుకున్నట్లయితే సాధారణ కార్యాలయ వేళలలో ఏదేని పని దినాన దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.

పై విషయానికి సంబంధించి ఇందుమూలంగా మరోసారి సదరు బాండ్ రాసిచిన్నవారి(లు)కి తెలియజేసేదేమంటే.. సంబంధిత నోటీసు/లు తేదీ నుండి 60 రోజుల్లోగా ఈ కింద పట్టికలో సూచించిన విధముగా సదరు రుణగ్రహీతల పేర్లపై ఉన్న మొత్తాలను, పేర్కొన్న బాండ్ రాసిచిన్నవారు(లు) ద్వారా అమలు చేయబడిన రుణ ఒప్పందం మరియు ఏవైనా ఇతర డాక్యుమెంట్లు/పత్రాల ప్రకారం సంబంధిత తేదీల నుండి చెల్లింపు పూర్తయ్యే వరకు మరియు/లేదా పరిపూర్ణమయ్యే వరకు కింద కాలమ్ (డి)లో ప్రస్తావించిన సంబంధిత తేదీల నుండి భవిష్యత్తు వడ్డీతో టిసిఎల్‌కు చెల్లించవలెను. రుణం తిరిగి చెల్లించేందుకు హామీ గా ఈ కింది హామీగాపెట్టిన ఆస్తి(లు) సంబంధిత బాండ్ రాసిచిన్నవారు(లు) ద్వారా టిసిఎల్‌కు తాకట్టు పెట్టబడమైనది.

రుణ ఖాతా సంఖ్య (ఎ)	బాండ్‌రాసిచ్చిన వారు (లు)/ చట్టబద్ధ వారసుదు(లు)/ న్యాయ ప్రతినిధి(లు) (బి)	ఈ కింది తేదీ నాటికి మొత్తం బకాయిలు (రూ.):* (సి)	డిమాండ్ నోటీసు తేదీ & ఎన్‌పిఎ తేదీ (డి)	హామీగా పెట్టిన అస్తులు/ కుదువ పెట్టిన అస్తులు/ స్థిరాస్తులు/తనఖా పెట్టిన అస్తుల యొక్క వివరణ (ఇ)
టర్మ్ లోన్ సౌకర్యం కాంట్రాక్ట్ నం. 7866494, 7823948, 7755080, 21821092, 7867272 & 21823259	1. ఎం/ఎస్. ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("రుణగ్రహీత/ తనఖాదారు/ తాకట్టుదారు"), 2.శ్రీ పి.కనకారావు (హామీదారు/ తనఖాదారు) 3. శ్రీమతి కనక లక్ష్మి పిల్లి ("హామీదారు") 4. శ్రీ జగన్మోహన్ రావు వద్దాని ("హామీదారు") 5. పి ఫణి రాజ్ ("హామీదారు")	20 నవంబరు, 2024 నాటికి రూ.3,87,43,364.38/- (మూడు కోట్ల ఎనభై ఏడు లక్షల నలభైమూడు వేల మూడువందల అరవైనాలుగు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)	16 డిసెంబరు, 2024 & 04 అక్టోబరు, 2024	(ఇక్కడ షెడ్యూలులో మరింత విపులంగా వివరించడమైనది)

*ప్రత్యేకించి పైన పేర్కొన్న తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్నట్లుగా భవిష్యత్తు వడ్డీ, అదనపు వడ్డీ , బకాయి చెల్లింపు మరియు/లేదా పరిపూర్ణమయ్యేవరకు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలతో టిసిఎల్‌కు బకాయి చెల్లింపులో బాండ్‌రాసిచ్చినవారు(లు) విఫలమయితే, టిసిఎల్ పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు)పై చట్టంలోని సెక్షన్ 13(4) కింద మరియు వర్తించే అన్ని నిబంధనల కింద నష్టాలు మరియు పర్యవసానాలకు బాండ్ రాసిచిన్నవారు(లు)/చట్టబద్ధవారసుదు(లు)/న్యాయ ప్రతినిధి(లు)పై చర్యలు తీసుకుంటుంది. టిసిఎల్ ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొ న్న హామీగాపెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు)ని విక్రయం, లీజు లేదా ద్వారా బదిలీ చేయకుండా సదరు బాండ్ రాసిచిన్నవారు(లు)/చట్టబద్ధవారసుదు(లు)/న్యాయ ప్రతినిధి(లు)లను చట్ట ప్రకారం నిషేధించడమైనది. చట్టం నిబంధనలు లేదా దాని కింద పేర్కొన్న నియమాలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘనకు ప్రోత్సహించిన ఎవరైనా చట్ట ప్రకారం జైలుశిక్ష మరియు/లేదా జరిమానా విధించేందుకు బద్ధులు.

షెడ్యూల్ - ఎ
హామీగా పెట్టిన అస్తుల వివరణ
దిగువన వివరించబడిన ఆస్తి యొక్క మొత్తం లేదా భాగం:

ఐటెమ్-1

తనఖాదారు ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ నంబరు: 376/2004.
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు, మర్రిపాలెం లేఅవుట్, జర్నలిస్టు కాలనీ వద్ద గల సర్వే నం.106/3లో 444.4 చదరపు గజాల కొలత భూమితో 1970 ఎస్ఎఫ్‌టి కొలత గ్రౌండ్ ఫ్లోర్, 1830 ఎస్ఎఫ్‌టి కొలత మొదటి అంతస్తు, కలిగియున్న హౌస్ నం.58-14-65/1 మరియు 58-14-65/1ఎ మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	హెచ్.నం. 58-14-65/1 మరియు 58-14-65/1ఎ
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	ఫ్లాట్ నెం. 29
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	444.4 చదరపు గజాలు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ, మర్రిపాలెం లేఅవుట్
నగరం / జిల్లా	విశాఖపట్నం జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	ఫ్లాట్ నెం. 8
దక్షిణం:	మున్సిపల్ బి టి రోడ్
తూర్పు:	ఫ్లాట్ నెం. 28
పడమర:	మున్సిపల్ బిటి రోడ్డు

ఐటెమ్-2

తనఖాదారు శ్రీ పిల్లి కనకారావు ద్వారా డాక్యుమెంట్ నంబరు: 1892/1998.
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, అక్కయ్యపాలెం, అల్లిపురం ఎక్స్‌టెన్షన్ వద్ద గల ఎస్.నం.539, ఫ్లాట్ నం.28 మరియు 29, డోర్ నం.45-58-16/4/21 ఆధారంగా 47.22 చదరపు గజాల కొలత అవిభాజ్య భూమి వాటాతో కలిసి 960 ఎస్ఎఫ్‌టి మరియు 430 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియాతో సెల్లార్‌లో 2 కారు కారు పార్కింగ్‌తో తో "హ్యాపీ హోమ్ అపార్ట్‌మెంట్స్-2" యొక్క 5వ అంతస్తులో ఫ్లాట్ నం.501 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	ఫ్లాట్ నం.28 మరియు 29, డోర్ నం.45-58-16/4/21 ఆధారంగా ఫ్లాట్ నం.501
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	ఫ్లాట్ నం.501
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	960 ఎస్ఎఫ్‌టి మరియు 47.22 చదరపు గజాల కొలత అవిభాజ్య భూమి వాటాతో కలిసి 430 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియాతో సెల్లార్‌లో 2 కారు కారు పార్కింగ్‌లు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	అల్లిపురం ఎక్స్‌టెన్షన్ అక్కయ్యపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్
నగరం / జిల్లా	విశాఖపట్నం జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	40' రోడ్డు
దక్షిణం:	ఫ్లాట్ నం.44
తూర్పు:	ఫ్లాట్ నం.30
పడమర:	ఫ్లాట్ నం.27

ఐటెమ్-3

తనఖాదారు ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ నంబరు: 4325/2013.
ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా కాకినాడ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కింద కాకినాడ అర్బన్ మండలం, సూర్యారావు పేట వద్ద ఉన్న ఎల్.పి.నం. 8/8లో 173 చదరపు గజాల విస్తీర్ణపు కొలత, పాత సర్వే నం.342 మరియు కొత్త సర్వే నం.213/2లో పట్టా నం.38/బి (పాతది) కొత్త నం.540, బ్లాక్ నం.70, వార్డ్ నం.30లో ఫ్లాట్ నం.10పై ఇంటి నం.70-15-7/6 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	హెచ్. నం. 70-15-7/6
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	10
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	173 చదరపు గజాలు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూర్యారావుపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
నగరం / జిల్లా	తూర్పుగోదావరి జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	29 అడుగులు లేదా 8.84 మీటర్ల బొనం వారి వీధి
దక్షిణం:	29 అడుగులు లేదా 8.84 మీటర్ల 80 అడుల వెడల్పు రోడ్డు.
తూర్పు:	45 అడుగులు లేదా 13.72 మీటర్ల ఫ్లాట్ నెం. 11 స్థలం
పడమర:	41.3 అడుగులు లేదా 12.57 మీటర్ల నల్లపురాజు సీతారామరాజు స్థలం

ఐటెమ్-4

తనఖాదారు ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ నంబరు: 8613/2011.
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు బ్రాడీపేట, 2/1లైన్, పాత మున్సిపల్ వార్డ్ నం.2, బ్లాక్ నం.9, బ్రాడీపేట వద్ద నున్న అసెస్‌మెంట్ నం.8302తో 227 చదరపు గజాల కొలత సర్వే నం.649, ఇంటి నం.5-2-6 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	హెచ్.నం. 5-2-6
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	227 చదరపు గజాలు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	బ్రాడీపేట, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
నగరం / జిల్లా	గుంటూరు జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	దివాకారుడి శ్రీనివాస శాస్త్రి, ఈ ఆస్తి ఉమ్మడి గోడ 71.0 అడుగులు
దక్షిణం:	విశ్వ హిందూ ఛారిటబుల్ ట్రస్ట్ బోర్డ్, ఈ అస్తి ప్రహరీ గోడ 71.0. అడుగులు
తూర్పు:	బ్రాడీపేట 1/1 లేన్ మున్సిపల్ రోడ్ 28.9 అడుగులు.
పడమర:	తంగిరాల సీతారామ శర్మ గోడ 28.9 అడుగులు,

ఐటెమ్-5

తనఖాదారు ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ నంబరు: 9012/2012
ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట పంచాయతీ, పటమట గ్రామం, కర్ణంగారి బజార్ వద్ద ఉన్న 830.27 చదరపు గజాలు కొలత, సర్వే నంబర్లు 111/2, 111/3 మరియు 111/4 లో కొత్త అసెస్‌మెంట్ నం.274537, ఇంటి నం.57-1-27 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	హెచ్. నం. 57-1-27
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	10
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	830.27 చదరపు గజాలు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	కరణంగారి బజార్, పటమట గ్రామం, పటమట పంచాయతీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
నగరం / జిల్లా	కృష్ణా జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	బొప్పనపల్లి స్వరాజ్యలక్ష్మి, సత్తెనపల్లి వరలక్ష్మిల అస్తి
దక్షిణం:	శ్రీ సాయి టవర్స్.
తూర్పు:	మున్సిపల్ కార్పొరేషన్ రోడ్
పడమర:	మున్సిపల్ కార్పొరేషన్ రోడ్

ఐటెమ్-6

తనఖాదారు ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ నంబరు: 4863/2009
ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కింద, లక్ష్మీనగర్ వద్దనున్న డోర్ నం.1660 దగ్గర, వార్డ్ నం.27/2లో 355.555 చదరపు గజాల కొలత, సర్వే నంబర్లు 839, 840లో అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాన్ యొక్క ఫ్లాట్ నం.37 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా. ఖాతా నం.	సర్వే నం. 839, 840
ఫ్లాట్ నెం..../ ఫ్లాట్ నెం.	ఫ్లాట్ నెం. 37
ఆస్తి యొక్క కొలత/విస్తీర్ణం	355.555 చదరపు గజాలు
ప్రదేశం/భూమి గుర్తులు/ ప్రాంతం పేరు, మొహల్లా	లక్ష్మి నగర్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా కింద, నెల్లూరు టౌన్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
నగరం / జిల్లా	శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు) జిల్లా
సరిహద్దులు	
ఉత్తరం:	ఫ్లాట్ నెం. 36
దక్షిణం:	ఫ్లాట్ నెం. 38
తూర్పు:	30 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు
పడమర:	ఫ్లాట్ నెం. 23

షెడ్యూల్- బి
తనఖా అస్తులు/మెషినరీల వివరణ
08 ఆగస్ట్ 2017 నాటి తనఖా ఒప్పందం కింద నోటీస్ నం.1 మరియు
06 ఫిబ్రవరి 2019 నాటి షరి పాస్ లేఖ

పుస్తక అప్పుల స్వభావం, స్వీకరించదగినవి
పుస్తక అప్పులు, బాకీలు, క్లెయిమ్‌లు మరియు బిల్లులతో సహా అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్‌లో చెలామణీ అయ్యే అస్తులు మరియు స్వీకరించదగినవి ఏవైనా. రుణగ్రహీత తన వ్యాపారంలో భాగంగా ఏ వ్యక్తి, సంస్థ, కంపెనీ లేదా బాడీ కార్పొరేట్, ట్రస్ట్, సొసైటీ, హెచ్‌యుఎఫ్ లేదా ప్రభుత్వ శాఖ లేదా కార్యాలయం లేదా ఏదైనా మునిసిపల్ లేదా స్థానిక లేదా పబ్లిక్ లేదా సెమీ ప్రభుత్వ సంస్థ లేదా అథారిటీ లేదా నిర్వాహణ సంస్థ ద్వారా ఇప్పుడు లేదా ఇకపై ఎప్పుడైనా చెల్లించాల్సిన మరియు బకాయిలకు సెక్యూరిటీ యొక్క కొనసాగింపు చెల్లించాల్సి ఉంటుంది.
స్టాక్స్ స్వభావం
ముడి పదార్థాలు, పూర్తయిన వస్తువులు, తయారీ ప్రక్రియలో ఉన్న వస్తువులు, ఇతర వస్తువులు మరియు ఇప్పుడు లేదా ఇకపై ఎప్పుడైనా రుణగ్రహీతకు చెందినవి లేదా రుణగ్రహీత వద్ద మరియు ఇప్పుడు ఏ సమయంలోనైనా స్టాక్‌లో ఉన్న అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిల్వలు. రుణగ్రహీత యొక్క కర్మాగారం లేదా ప్రాంగణం లేదా ఏదైనా ఇతర ప్రదేశాలలో నిల్వ చేయబడిన లేదా నిల్వ చేయబోయేవి లేదా తీసుకువచ్చినవి లేదా భారతదేశంలో ఎక్కడైనా ఏదైనా ఇతర ప్రాంగణంలో లేదా ప్రదేశంలో స్వాధీనం మరియు ఆక్రమణ చేసినవి.
చర అస్తుల స్వభావం
రుణగ్రహీతకు చెందిన ప్రస్తుత, ఇకపై ఎప్పుడైనా అన్ని స్థిర అస్తులు, పరికరాలు, ప్లాంట్, మెషినరీ, పరికరాలు, ఫిక్చర్‌లు, ఫిట్టింగ్‌లు, విడి భాగాలు, ఉపకరణాలు, ఏవైనా వృద్ధి చెందిన ఇతర వస్తువులు, ఇంకా ఏదైనా చర అస్తులు లేదా రుణగ్రహీత తొలగించినవి మరియు ప్రస్తుతం లేదా ఇకపై ఎప్పుడైనా వేయునవి, రవాణాలో భాగంగా తీసుకువచ్చి రుణగ్రహీత యొక్క కర్మాగారం లేదా ప్రాంగణంలో లేదా ఇతర ఏదైనా ప్రదేశంలో నిల్వ చేసినవి, నిల్వ చేయబోయేవి ఏవైనా మరియు భారతదేశంలో ఎక్కడైనా ఏదైనా ఇతర ప్రాంగణంలో లేదా ప్రదేశంలో స్వాధీనం మరియు ఆక్రమణ చేసినవి సహా అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తులో తరలించదగిన అస్తులు.
లేదా ఏదైనా ఇతర వివరణ/వివరాలు
ప్రాథమికం: ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటిలోనూ రుణగ్రహీత యొక్క ప్రస్తుత ఆస్తిపై హైపోతెకేషన్ ద్వారా మొదటి %ం% ప్రత్యేక ఛార్జ్.

తేదీ: 26.12.2024
ప్రదేశము: ముంబై

టాటా కేపిటల్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి

కుసులవాడలో మరల మైనింగ్ ప్రకంపనలు

లబోదిబోమంటున్న ప్రజలు
కుసులవాడలో మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి
28న ప్రజాభిప్రాయ సేకరణను ఆపివేయాలి
ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడొద్దు
అధికారులకు వినతి
సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న గ్రామ ప్రజలకు మరల మైనింగ్ భూతం ద్వారా ప్రజల గుండెల్లో భయం మొదలైంది అప్పట్లో ఈ మైనింగ్ పై ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టేసరికి గ్రామ ప్రజలు అందరూ తీవ్రంగా వ్యతిరేకించడంతో జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సేకరణ రద్దు చేశారు దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు కానీ ఈ ఆనందం కాస్త మూడు నెలల ముచ్చటగా మిగిలింది మరల మైనింగ్ పై రోజుకో విధంగా మాటలు వినిపిస్తున్నాయని గ్రామ ప్రజలు మైనింగ్ కు గురి కాకుండా గ్రామాలను కాపాడాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. అప్పట్లో సిపిఎం సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున పరిసర గ్రామ ప్రజలకు మైనింగ్ జరగడం వల్ల జరిగే తీవ్రమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మరలా మైనింగ్ విషయం తెరపైకి రావడంతో బుధవారం సిపిఎం బృందం గ్రామాల్లో పర్యటించింది. వివరాల్లోకెళ్తే ఆనందపురం మండలం కుసులవాడలో మైనింగ్ తవ్వకాలకు మరల ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం నాయకులు 78వ కార్పొరేటర్ గంగారావు పేర్కొన్నారు. బుధవారం కుసులవాడ గ్రామంలో సిపిఎం బృందం పర్యటించారు. 78వ కార్పొరేటర్ గంగారావు, సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో కుసులవాడ పంచాయతీ చిన్నాపురం, ఇచ్ఛాపురం, కుసులవాడ గొల్లపాలెం, కుసులవాడ గ్రామాలలో పర్యటించి మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ కుసులవాడ గ్రామపంచాయతీ సర్వే నెంబరు 104 తెల్ల కొండ (ఎద్దు మెట్ట) గత ఆగస్టు నెల 28న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలందరూ ఐక్యంగా తిప్పు కొట్టడంతో అధికారులు వెనిదిరిగారని అన్నారు ఇటీవల కాలంలో మరల రహస్యంగా వి ఆర్ ఇన్ఫ్రా టెక్నాలజీ సంస్థ ప్రకటనలు ఇచ్చి 28న ప్రజాభిప్రాయ సేకరణ జరుపడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు దీనిపై అందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. కుసులవాడలో మైనింగ్ తవ్వకాల వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆ ప్రాంత ప్రజల జీడి, మామిడి, కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలకు అపార నష్టం జరుగుతుందన్నారు. గాలి, తాగు నీరు కలుషితం అవుతాయని, కాలుష్య ప్రమాదం పెరుగుతుందని తెలిపారు. బ్లాస్టింగ్ రహిత అనుమతులు అంటూ మాయ మాటలు చెప్పి మైనింగ్ తవ్వకాలకు ప్రయత్నాలు చేస్తారని వీటిని ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 78వ కార్పొరేటర్ గంగారావు సిపిఎం, భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎస్ మూర్తి ,ఐద్వా నాయకురాలు నాగరాణి ,తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానం ద్వారా మానసిక దుర్గందాన్ని తొలగించుకోండి

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా

విశాలాంధ్ర - భీమిలి: శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 23వ వార్షికోత్సవం సందర్భంగా భీమిలి ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో పీఠాధిపతి డా, ఉమర్ అలీషా అనుగ్రహ భాషణ చేశారు. ఉమర్ ఆలీషా మాట్లాడుతూ జ్ఞానం ద్వారా మానసిక దుర్గంధాన్ని తొలగించుకోవాలని తాత్విక జ్ఞాన శక్తి ద్వారా మానవునిలో సదాలోచన ప్రవేశ పెట్టి, మానవత్వం పరిమళింప చేయు వాడే సద్గురువు అన్నారు. ఆధ్యాత్మికత మానవునిలో సేవా స్ఫూర్తిని కల్పించును.వృద్ధాప్యంలో తల్లిదండ్రులను. విస్మరించరాదు అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం భీమిలి ఆశ్రమ ప్రాంగణంలో 23 వ వార్షికోత్సవ సభ కు పీఠాధిపతి డా ఉమర్ అలీషా అధ్యక్షత వహించగా ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షుడు డా,వెంకటేశ్వర యోగి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ వేత్త శ్రీ పరవస్తు ఫణి శయనసూరి, విశాఖ సమాచారం చైర్మన్ ఎస్.వీరభద్రరావు, మనోజ్ కుమార్ జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. డా. వెంకటేశ్వర యోగి మాట్లాడుతూ మానవుడులో జ్ఞాన పార్శ్వం, అజ్ఞాన పార్శ్వం రెండూ ఉంటాయని, సద్గురువు జ్ఞాన భోద ద్వారా మానవుని చెయ్యి పట్టుకుని అజ్ఞానము నశింప చేయునని అన్నారు. పరవస్తు సూరి పాడిన పద్యాలు సభికులను అలరించాయి. అనంతరం 40 మంది వృద్ధులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డా,పింగళి ఆనంద్ కుమార్, డా రాధాకృష్ణ సభలో ప్రసంగించారు. ఎన్టీవీ ప్రసాద్ వర్మ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్యకర్తలు పివి రామారెడ్డి, డి.రమేష్, బంగారు రాజు, డివి నారాయణరావు, డి.సత్యనారాయణరావు పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో బొమ్మన శారీ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: వస్త్ర వ్యాపార రంగంలో 93ఏళ్ల అనుభవం ఉన్న 'బొమ్మన' సంస్థ విశాఖలోని మద్దిలపాలెంలో మరో శాఖగా శ్రీ బుట్ట బొమ్మ పేరిట శారీ స్టోర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ప్రారంభించారు. ఈ మేరకు సంస్థ అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్ కుటుంబ సభ్యులు శారీ స్టోర్ ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. నమ్మికకు, నాణ్యతకు ప్రాధాన్యత ను ఇస్తూ ఆధునిక డిజైన్ల తో కూడిన అన్ని చీరలు బుట్ట బొమ్మ శారీ స్టోర్ లో లభ్యమవుతాయన్నారు. 93 ఏళ్ళు గా బొమ్మన కుటుంబాన్ని ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని వారి అభిరుచికి అనుగుణంగా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చేరువ చేసేందుకే 'బుట్ట బొమ్మ'ను ప్రారంభించామని తెలిపారు. 'బుట్ట బొమ్మ' అధినేత బొమ్మన మణిరాజ్ కుమార్ మాట్లాడుతూ సంప్రదాయం ఉట్టిపడేలా గద్వాల్, కంచి, ధర్మవరం వంటి చీరలు అందుబాటు ధరల్లో లభ్య మవుతాయన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేలా వస్త్రాలను ఇక్కడ విక్రయించనున్నట్లు తెలిపారు. బొమ్మన సిల్క్స్ అధినేత బొమ్మన యువరాజ్ కుమార్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారాన్ని తమ కుటుంబం తరాలు గా కొనసాగిస్తుందని, వారి బాటలో తాము కూడా విలువలతో షో రూంలు నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన సునీత, బొమ్మన సంజన, బొమ్మన చంద్రిక పాల్గొన్నారు.

ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం ప్రారంభించిన శరగడం

విశాలాంధ్ర - పెందుర్తి : భారత్‌లో అతిపెద్ద ప్యూర్ ప్లే ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ లను పాత పెందుర్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వెహికల్స్ తో పర్యవరణానికి హాని ఉండదని, ఇప్పుడు అందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. అతి తక్కువ ధరకు ఎన్నో ఫీచర్లతో ఓలా స్కూటర్లు లభిస్తున్నాయని, డిజిటల్ కీ ఉండడం వల్ల దొంగతనాలకు ఆస్కారం ఉండదన్నారు. భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. ఓలా కోస్టల్ సిటీ లీడ్ వాన లోకేశ్వరరావు మాట్లాడుతూ ఓలా నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా 4 వేల స్టోర్లకు విస్తరించినట్లు తెలిపారు. ఈవీ రంగంలో ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన విస్తరణలలో ఇది ఒకటని, ఓలా ఎలక్ట్రిక్ ఈ రంగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుందన్నారు. సర్వీస్ సెంటర్లతో కలిసి 3,200కు పైగా కొత్త స్టోర్లను ప్రారంభించడం ద్వారా టైర్-1, టైర్-2 నగరాలను దాటి భారతదేశం అంతటా దాదాపు ప్రతి పట్టణం, తాలూకా వరకు చొచ్చుకుపోవడానికి వీలుగా పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవడానికి కంపెనీ కట్టుబడి ఉందన్నారు. ఈ విస్తరణతో ఓలా ఎలక్ట్రిక్ తన సేవింగ్‌వాలా స్కూటర్ ప్రచారంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చిందని చెప్పారు. ఓలా ఏరియా సర్వీస్ మేనేజర్ డీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రతి నగరం, పట్టణం, తాలూకాకు మా నెట్ వర్క్ ను విస్తరిస్తున్నందున ఈ రోజు భారతదేశపు ఈవీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. సర్వీస్ సెంటర్లతో కలిసి కొత్తగా తెరిచిన స్టోర్లతో ఈవీ కొనుగోలు, యాజమాన్య అనుభవాన్ని పూర్తిగా పునర్నిర్వచించామని చెప్పారు.

వెంకటాద్రిపై ఆయుష్ గణపతికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వెంకటాద్రి పై ధనుర్మాస ఉత్సవాలు పదో రోజు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా క్షేత్రపాలకుడు ఆయుష్ గణపతికి ఆలయ ప్రధాన అర్చకులు మహతి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు క్షీరాభిషేకం జరిపించారు. అలాగే వెంకటాద్రి పై గల శ్రీనివాసుని ఆలయంలో ఉదయం 4- 30 గంటలకు స్వామివారిని మేల్కొల్పి, అనంతరం తనయ విన్నపం చేసి హారతి, సేవకాలం, శాత్తుమొరై, తిరుప్పావై పారాయణం, ప్రవచనం జరిపించారు. అనంతరం స్వామి వారికి ప్రసాదాలు నివేధన చేసారు. భక్తులకు తీర్ధ గోష్టి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని రామనుజాచార్యులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో నీలిమ తెలిపారు.

పరదేశిపాలెంలో క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర - కొమ్మాది: పరదేశీపాలెం బోయపాలెంలో నేతన్య చర్చి ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రపంచ శాంతి కొరకు బిషప్. డా. కే.ఆర్. సింగ్ ప్రార్ధనలు చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిషప్. డా. కే. ఆర్. సింగ్, సంఘ కాపారులు రెవ. వై.ఆమోసు, రెవ. జి.జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - తగరపువలస: ఈ నెల 28,29 తేదీల్లో పెందుర్తి సుజాతనగర్‌లో జరగబోతున్న సిపిఎం పార్టీ విశాఖ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ ను నిర్వహించారు. స్థానిక చిట్టివలస సిఐటీయు ఆఫీస్ నుండి బైక్ ర్యాలీని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు 78 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బి.గంగా రావు ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ భీమిలి రోడ్డు గొల్ల వీధి వైయస్సార్ విగ్రహం తాత థియేటర్ బైపాస్ రోడ్డు మీదగా సాగింది. ఈ ర్యాలీలో ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగ రావు, ఎస్.అప్పలనాయుడు, నేలతి రామ పల్ల పెంట రాజు, నమ్మి నాయుడు, శ్రీనివాసరావు జీర్సచ్చారావు, సూర్యారావు, రీసు నర్సింగ్‌రావు, ప్రవీణ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పురవీధుల్లో మహాసభలు జయప్రదం చేయాలని నినాదాలు చేశారు.

క్రీస్తు పుట్టుకకు 1600 ఏళ్ల క్రితమే చారిత్రక ఆధారాలు

విశాలాంధ్ర- విశాఖపట్నం: యేసు క్రీస్తు పుట్టుకకు 1600 ఏళ్ళ క్రితమే చారిత్రక ఆధారాలను ప్రవచన గ్రంధాలు మానవాళికి బయలుపరచాయని రైట్ థియాలజీ ఫోరం (ఆర్.టి.ఎఫ్) హైదరాబాద్ దైవవిజ్ఞాన శాస్త్ర (థియోలజీ) అధ్యాపకుడు తిమోతి ముత్యాల అన్నారు. ఐదు అద్భుతాలు మానవ జాతికి ఆయన పుట్టుకకు ముంగుర్తులుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మద్దిలపాలెం కొత్త రేసపువానిపాలెం క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ (క్యూఎంబీ) చర్చ్ లో మంగళవారం సాయంత్రం స్నేహితుల క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. 75 వసంతాల సుదీర్ఘ శరిత్ర కలిగిన క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ కి చెందిన క్రైస్తవులు తమ క్రైస్తవేతర మిత్రులు శ్రేయోభిలాషులను సంఘానికి ఆహ్వానించి క్రిస్మస్ సందర్భంగా తమ విశ్వస జీవితానికి సంబంధించిన సత్యాలు సంతోషాలు వారిలో పంచు కొని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా క్రైస్తవ జీవన విధానాన్ని వివరించేలా కార్యక్రమం నిర్వహించారు. క్రిస్మస్ కు ఒక రోజు ముందు స్నేహితుల క్రిస్మస్ జరుపుకునే ఆనవాయితీ ఈ సంఘంలో కొన్ని గత కొన్ని దశాబ్దాలుగా నెలకొని ఉంది. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైనప్రముఖ థియోలజీ ప్రొఫెసర్ తిమోతీ ముత్యాల మాట్లాడుతూ సృష్టిలో ఉత్కృష్టమైనదిగా చరిత్రలో విశిష్టమైనదిగా యేసు క్రీస్తు ప్రభువు జననం కాల పరీక్షలకు నిలవడానికి గల కారణాలు ఆయన వివరించారు. దేవ దూతలు ముందే రాజుకు కుటుంబంవారికి తెలియపర్చడం, లోక రక్షకుడు పుట్టాడని తెలిపే నక్షత్రం ఆకాశంలో కనిపించడం, గొడ్రాలైన పండుముసలి ఎలీసబెతు గర్భంధరించడం యోహానును కనడం ఆయన యేసురాక కోసం బిగ్గరగా ప్రకటించడం, కన్యక గర్భం ధరించి కుమారుడ్ని (ఏసుక్రీస్తు) కనడం ఆయన లోకానికి రక్షకుడు కావడం. ఈ విషయాన్నీ ఆయన పుట్టుకకు 1600 ఏళ్ళ క్రితమే ఆయా కాలాల్లోని ప్రవక్తల ద్వారా లో కానికి బయలుపడటం. ఆకాశంలో కనిపించిన వింతైన నక్షత్రాన్ని పరిశీలించడానికి బెత్లహేమునకు తూర్పుదేశపు జ్ఞానులు వెళ్ళారని ఇది బైబిల్ చెబుతోందన్నారు. చర్చ్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జి స్టీవె పీటర్, పాస్టర్ చార్లీ మోజెస్, సాగర్ నగర్ సంఘకాపరి ఎండీపీ ప్రసాద్, సంఘ అధ్యక్షులు టి ఐజక్ కార్యదర్శి కె. ఇజ్రాయిల్, కోశాధికారి జి భాస్కర రావు తదితర సంఘ ప్రజలు కార్యక్రమ నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారు . విశేషసంఖ్యలో హాజరైన సభ్యులు వారి స్నేహితులు శ్రేయోభిలాషుల కుటుంబాలతో క్యూఎంబి చర్చ్ లో సందడి నెలకొంది.

మహిళల ఆర్థిక బలోపేతానికి ఎస్.హెచ్.జి. మేళా దోహదం

- రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఎస్. హెచ్.జి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయదానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్. హెచ్.జి. మేళాను నిర్వహిస్తున్నాయని, విశాఖపట్నంలో స్వయం సహాయక సంఘ సభ్యులచే తయారు చేయబడిన వస్తు,వస్త్ర, ఆహార ఉత్పత్తులు 100 స్టాళ్ల ఏర్పాటుతో ఐదు రోజులు పాటు సంజ ఉత్సవ్ - అప్నో కా ఉత్సవ్ పేరున జీవీఎంసీ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2024 ఎస్. హెచ్.జి.మేళ ను సందర్శించి ప్రజలందరూ మహిళల ఆర్థిక బలోపేతానికి సహకరించాలని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. బుధవారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ , పలువురు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరంలో గల ఎ.ఎస్ .రాజా కాలేజీ మైదానంలో 2024 ఎస్ హెచ్..జి.మేళా ను ప్రారంభించారు. ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను అందరితో కలిసి తిలకించారు. ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన తర్వాత విశాఖ నగరంలో వేల సంఖ్యలో ఎస్ హెచ్..జి మహిళా మణులను చూస్తే చాలా ఆనందం కలుగుతుందన్నారు. పార్లమెంట్లో మహిళల అభ్యున్నతికి, వారికి కల్పించవలసిన రిజర్వేషన్ కొరకు తను గళం విప్పానన్నారు. మహిళలు ఇంటి వరకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో, ఉత్పత్తుల తయారీలో సామాజికంగా ,ఆర్థికంగా బలోపేతం కావాలని, అందుకు ఇటువంటి ఎస్ హెచ్ జి మేళాలు ఎంతో దోహదపడతాయన్నారు. మహిళల అభ్యున్నతికి నాకు కేటాయించిన పది కోట్ల ఎంపీ నిధులను వినియోగిస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు వినియోగించుకునేలా కృషి చేస్తూ, తద్వారా ఎస్. హెచ్.జి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో కేవలం ఎస్ జి మహిళల అభ్యున్నతికి వ్యాపార పరంగా వారిని అభివృద్ధిపరిచేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 2024 ఎస్ హెచ్ జి మేళాను ఒక ఉత్సవంలా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మరియు ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో విశాఖ నగరంలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులచే స్వయంగా తయారుచేసిన వస్తు, వస్త్ర, ఆహార, ఇతర ఉత్పత్తులను ఒకే చోటకు చేర్చి ప్రజలకు 100 స్టాళ్లతో ప్రదర్శిస్తూ అమ్మకం కొరకు ఉంచేలా 2024 ఎస్ హెచ్ జి మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఐదు రోజులపాటు డిసెంబర్ 25 నుండి 29 వరకు నిర్వహిస్తున్న ఈ మేళాను ప్రజలందరూ వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేలా ఎస్ హెచ్ జి ప్రొఫైల్ యాప్ లో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. తద్వారా మహిళలు- ప్రజలకు అమ్మకాలకు, కొనుగోలుకు వ్యాపారం అనుసంధానంగా ఉండేలా ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ (ఓ ఎన్ డి సి) వేదికను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియకు మెప్మా , జీవీఎంసీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ ఓ ఎన్ డి సి ద్వారా కొనుగోలుదారులకు ఎక్కువ వస్తువులు తక్కువ రేట్లకు లభించేలా అమ్మకం దారులకు లాభదాయకంగా ఉండేటట్లుగా ఈఓఎన్‌డిసి వేదిక ఉపయోగ పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వినియోగించుకునేలా ఎస్ ఎస్ జి మహిళలు నిరంతర కృషి చేయాలని కమిషనర్ గారికి సూచించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావుకు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ కు, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ కు యు సి డి పథసంచాలకులు పీఎం సత్యవేణి ఎస్. హెచ్.జి మహిళలలుచే తయారుచేసిన జ్ఞాపికలను అందించి సత్కరించారు. అనంతరం అద్భుతంగా ఏర్పాటు చేసిన ఈ మేళాను, అధిక సంఖ్యలో ఎస్ హెచ్ జి మహిళలను బలోపేతం చేసినందుకుగాను అందరూ కలిసి యుసీడీ పథసంచాలకులు పీఎం సత్యవేణి ని , యు సి డి అధికారులను ,సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు గొలగాని మంగ వేణి ,గేదెల లావణ్య ,బిపిన్ కుమార్ జైన్, ఈ సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, కే .కనకమాలక్ష్మి, ఏపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

విక్రందేవ్ వర్మ ఆశ్రమాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్, జైపూర్, మాడుగుల మహారాజా విక్రందేవ్ వర్మ ముని మనవుడు విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ జన్మదిన వేడుక నిరాడంబరంగా జరిగింది. బుధవారం జన్మదిన వేడుకలు వన్ టౌన్ లోని మోతీ మహల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నూతన వస్త్రాల వితరణ, అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆశిస్తున్నాను అన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు.స్వర్గీయ మహారాజా విక్రందేవ్ వర్మ హాయంలో ఆంధ్ర యూనివర్సిటి ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఏయుకి భూములు ఇవ్వడంతోపాటు భవనాలు కట్టించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. విశాఖపట్నం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తామని,ఆంధ్రయూనివర్సిటీకి తమ వంతు సేవలు అందిస్తామన్నారు.